టాకింగ్స్ పాయింట్స్ : బిఎస్ఎన్ఎల్

**మార్చి 28, 29 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె!**
**భారతదేశం అమ్మకానికి లేదు! భారత ప్రజలమైన మేము దీనిని అనుమతించము!!**
**బిఎస్ఎస్ఎల్‌ను కాపాడండి - దేశాన్ని రక్షించండి!!!**

ప్రభుత్వరంగ సంస్థలను చంపటం, అమ్మటం మరియు బడా కార్పొరేట్లకు జాతీయ సంపదను దోచుకోవటంలో సహకరించటం అనేవి నరేంద్ర మోడీ ప్రభుత్వ ఆర్థిక విధానపు ప్రత్యేక లక్షణముగా వున్నది. టెలికాం రంగంలో కూడా ఈ ఆర్థిక విధానం విజయవంతంగా అమలు చేయబడుతోంది.

భారతదేశంలో నయా ఉదారవాద ఆర్థిక విధానాలు ప్రవేశపెట్టిన 1991 సంవత్సరంలో టెలికాం రంగంలో కూడా ప్రభుత్వం తీవ్రమైన మార్పులు తీసుకొచ్చింది. నేషనల్ టెలికాం పాలసీ. 1994 (జాతీయ టెలికాం విధానం 1994)లో ప్రవేశ పెట్టింది. ఈ విధానానికి ముందు ప్రభుత్వం తానే టెలికాం సేవలు అందిస్తుండేది. కానీ ఈ ఎన్టీపీ-ప్రకారం ప్రైవేట్ కంపెనీలు కూడా టెలికాం సేవలను చేసేందుకు అనుమతించారు. ప్రభుత్వం దీనిని సమర్థించుకోడానికి డిమాండ్ మేరకు టెలిఫోన్ కనెక్షన్లు ఇచ్చేందుకు టెలికాం డిపార్ట్మెంట్‌కు తోడ్పడేందుకే ప్రైవేట్ కంపెనీలను అనుమతిస్తున్నామని, సరసమైన ధరలకు ప్రపంచ స్థాయి సేవలను అందించటానికి ఈ విధానం ఉపయోగపడుతుందని అన్నారు.

కానీ ఈ ఎన్‌టిఆర్ 1994 అసలు ఉద్దేశం భారత టెలికాం రంగాన్ని ప్రైవేట్ కార్పొరేట్లకు అప్పగించటమే. ఆ తరువాత జరిగిన పరిణామాలు దీనినే రుజువు చేశాయి. ప్రైవేట్ కంపెనీలకు మొబైల్ సేవలతో సహా టెలికాం సర్వీసులు అందించేందుకు లైసెన్సులు ఇచ్చారు. దీనితో మన దేశంలో మొబైల్ యుగం ప్రారంభమైనది. కానీ ఆ సమయంలో ప్రభుత్వ సర్వీస్ ప్రొవైడర్‌గా వున్న టెలికాం డిపార్ట్మెంట్‌కు మొబైల్ సేవల లైసెన్స్ ఇవ్వలేదు. ఆ తరువాత దాని నుండి ఏర్పడిన బిఎస్ఎన్ఎల్ ఎట్టకేలకు 2002లో మాత్రమే చాలా ఆలస్యముగా, మొబైల్ సేవలను ప్రారంభించింది. ప్రభుత్వ శాఖగా వున్న టెలికాం డిపార్ట్మెంట్‌కు గానీ ఆ తరువాత డిఓటి నిర్వహిస్తున్న టెలికాం సేవలను అది ఏర్పాటు చేసిన ప్రభుత్వరంగ సంస్థ బిఎస్ఎన్ఎల్‌కు బదిలీ చేసిన తరువాత గానీ ప్రైవేటు కంపెనీలతో పోలిస్తే మొత్తం 7 సంవత్సరాలు సుదీర్ఘ జాప్యం చేసి చివరికి 2002లో మాత్రమే ప్రభుత్వరంగ సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్ మొబైల్ సర్వీసులను ప్రారంభించింది. ప్రైవేటు టెలికాం కంపెనీల లాభం కోసమే ఈ జాప్యం ఉద్దేశపూర్వకముగా చేయబడినది.

1994లో ఆనాటి టెలికాం శాఖామంత్రి శ్రీ సుఖ్‌రామ్, ప్రైవేట్ టెలికాం కంపెనీల నుండి లైసెన్సు ఫీజుగా ప్రభుత్వానికి రూ. 1,25,000 కోట్లు ఆదాయం వస్తుందని ప్రకటించారు. కానీ 1995 నుండి 1999 వరకు ఈ కంపెనీలు చెల్లించినది చాలా తక్కువగానే వున్నది. లైసెన్సు ఫీజు చాలా ఎక్కువగా వున్నందున కట్టలేకపోతున్నామని అన్నాయి. ఆనాడు వాజ్‌పాయి గారి నాయకత్వములో వున్న బిజెపి ప్రభుత్వం ఈ సొమ్ము వసూలు చేసేందుకు గట్టి చర్యలు తీసుకోకపోగా ఆనాటి టెలికాం మంత్రిని లైసెన్సు ఫీజు బకాయిలు చెల్లించాల్సిందేనని, లేకుంటే లైసెన్సు రద్దు చేస్తామని అన్నందుకు టెలికాం శాఖ నుండి బదిలీ చేసింది. ఆ తరువాత వేలాది కోట్ల లైసెన్స్ ఫీజు మొత్తాన్ని రద్దు చేసింది. ఆ తరువాత విధానాన్నే మార్చింది. తమకు ప్రతి సంవత్సరము వచ్చే ఆదాయంలో కొద్ది శాతం మాత్రమే లైసెన్సు ఫీజుగా చెల్లించే విధముగా విధానాన్ని మార్పు చేసింది. ఆదాయాన్ని తక్కువగా చూపించి చాలా తక్కువగా లైసెన్సు ఫీజు చెల్లించెందుకు ఇది దారి తీసింది. ప్రైవేట్ కంపెనీలకు అనుకూలముగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన విధానాలనే బిజెపి ప్రభుత్వం ఈ విధముగా తూ.చ. తప్పకుండా అమలు చేసింది.

ఇంతేగాక వాజ్‌పాయి గారి ఎన్‌డిఏ ప్రభుత్వం టెలికాం రంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం కన్నా ఎక్కువ దూకుడుగా ప్రైవేటీకరణ విధానాలను అమలు చేసింది. విఎస్ఎన్ఎల్ (విదేశ్ సంచార్ నిగమ్ లిమిటెడ్ నిగమ్ - ఇది అంతకి ముందు డిఓటి నిర్వహిస్తున్న ఓవర్సీస్ కమ్యూనికేషన్‌ను విఎస్ఎన్ఎల్ పేరుతో ఏర్పాటు చేయబడిన ప్రభుత్వరంగ సంస్థ)ను టాటాలకు అతి తక్కువ ధరకు అమ్మింది. దీని వలన ప్రభుత్వరంగంలో ఏమి లేకుండా చేసి ఓవర్సీస్ కమ్యూనికేషన్స్ మొత్తం ప్రైవేట్ కంపెనీకి బదిలీ చేయబడింది. ప్రభుత్వ రంగానికి చోటు లేకుండా పోయింది.

వాజ్‌పాయి ప్రభుత్వం ఆ తరువాత వచ్చిన కాంగ్రెస్ నాయకత్వాన ఏర్పడిన యుపిఏ ప్రభుత్వం ప్రైవేట్ టెలికాం కంపెనీలతో పోటీ పడగల సామర్థ్యం బిఎస్ఎన్ఎల్‌కు లేకుండా చేసే విధానాలను రూపొందించాయి. బిఎస్ఎన్ఎల్ పెరుగుదలను ఉద్దేశపూర్వకముగా ఆపుజేసాయి. బిఎస్ఎన్ఎల్ తన నెట్‌వర్క్ విస్తరణకు అవసరమైన ఎక్విప్‌మెంట్ తేనీయకుండా ఏదో ఒక సాకు చూపి ఆపుజేశాయి. దీని వలన బిఎస్ఎన్ఎల్ సంక్షోభంలోకి నెట్టబడింది. దీనిని అవకాశముగా ప్రైవేట్ టెలికాం కంపెనీలు విస్తరించి మొబైల్ సర్వీసుల్ మార్కెట్‌ను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నాయి.

ఇప్పుడు మోడీ గారి నాయకత్వంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వము బిఎస్ఎన్ఎల్‌ను ఉనికిలో లేకుండా చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నది. బిఎస్ఎన్ఎల్‌లో వున్న ట్రేడ్ యూనియన్లన్నీ అనేకసార్లు డిమాండ్ చేసినా బిజెపి ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్‌కు చాలా కాలం నుండి 4జి సర్వీసులు ప్రారంభించనీయకుండా ఆటంకాలు సృష్టిస్తున్నది. వాస్తవానికి ప్రభుత్వం టెలికాం రంగం మొత్తాన్ని ముకేష్ అంబానికి అప్పగించింది. ప్రధానమంత్రి మోడీ గారు ముకుళిత హస్తాలతో రిలయన్స్ జియో సర్వీసులను వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు రిలయన్స్ జియో 2016లో ఒక ప్రకటనను విడుదల చేసింది. మోడీ గారి ఆశీస్సులతో రిలయన్స్, జియో గిట్టుబాటు కాని ధరలతో అనేక ప్రైవేట్ టెలికాం కంపెనీలను దివాళా తీయించి టెలికాం రంగంలో గుత్తాధిపత్యాన్ని సాధించింది. ప్రైవేట్ టెలికాం కంపెనీలు అనేకం ఈ కాలంలో మూతపడ్డాయి. ఈ విధానాల వలన టెలికాం రంగానికి ఆదాయం తగ్గినందున దీనిపై ప్రభుత్వానికి చెల్లించవలసిన లక్షల కోట్ల లైసెన్స్ ఫీజు గణనీయముగా తగ్గి పోయింది.

ఈ విధానాల వలన నేడు ప్రైవేటు టెలికాం కంపెనీలలో మూడు మాత్రమే మిగిలాయి. ప్రభుత్వరంగ సంస్థలైన బిఎస్ఎన్ఎల్ మరియు ఎంటిఎన్ఎల్‌లు మిగిలాయి. 2021 ఆఖరులో ప్రైవేట్ టెలికాం కంపెనీలు టెలికాం సేవల రేట్లు 20 నుండి 25 శాతం వరకు పెంచాయి. బిఎస్ఎన్ఎల్ గనుక రంగంలో లేకుంటే టెలికాం సేవల ధరలు మరింత పెంచి మొబైల్ మరియు డేటా సర్వీసులు సామాన్యులకు ప్రత్యేకించి పేదలకు అందుబాటులో లేకుండా పోతాయి. వారి ఆదాయాలు కరోనా మహమ్మారి వలన మరింత పడిపోయినందున ఈ సమస్య తీవ్రమవుతుంది. గ్రామీణ ప్రాంతాలు మరియు వెనుకబడిన ప్రాంతాలకు ఇంటర్నెట్ కనెక్టివిటీ చాలా తక్కువగా వుండటం మరియు ఇంటర్నెట్ సేవల ధరల పెరుగుదల వలన పేదలకు ఇంటర్నెట్ సౌకర్యానికి చెల్లించగలిగే పరిస్థితి లేనందున ఆన్‌లైన్ విద్య అందుబాటులో వుండదు. ఈ సమస్యని పట్టించుకోకుండా ప్రభుత్వం అన్ని రంగాలలో డిజిటలైజేషన్ చేస్తున్నందున ప్రజలు మరిన్ని ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది.

గత 20 సంవత్సరాలు, అంతకుమించి ఎక్కువగా ప్రైవేట్ టెలికాం కంపెనీలు తాము చెల్లించాలిన లైసెన్సు ఫీజు పూర్తిగా చెల్లించకుండా కొంత మాత్రమే చెల్లిస్తున్నాయనే విషయాన్ని మనం గుర్తుంచుకోవాల్సిన అవసరం వున్నది. ఈ సమస్య చివరికి సుప్రీం కోర్టు దాకా వెళ్లింది. దీనిపై 24 అక్టోబర్ 2019న సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పు ప్రకారం ప్రైవేటు టెలికాం కంపెనీలు ప్రభుత్వానికి రూ. 1,69,000 కోట్లు చెల్లించాలి. ఈ బకాయిలను "అడ్జస్టడ్ గ్రాస్ రెవెన్యూ డ్యూస్" (ఎడ్జస్టెడ్ గ్రాస్ రెవిన్యూ బకాయిలు ఏజిఆర్ బకాయిలు) అంటారు. ఏఆర్ అనేది ఒక టెలికాం కంపెనీ. తాను ప్రభుత్వానికి చెల్లించాల్సిన లైసెన్స్ ఫీజు ఎంత అనేది లెక్కించేందుకు తన ఆదాయాన్ని లెక్కించాల్సిన పద్ధతి. ఈ లెక్క ప్రకారం వోడాఫోన్ ఐడియా ఒక్కటే రూ. 58,254 కోట్లు చెల్లించాలి. ఈ విషయంలో మోడీ ప్రభుత్వము తమ ఆశ్రిత పెట్టుబడిదారులకు సహకరించేందుకు ఒక రెస్క్యూ ప్లాన్‌తో వేగంగా ముందుకు వచ్చింది. ప్రైవేట్ టెలికాం కంపెనీ లు చెల్లించాల్సిన స్పెక్ట్రమ్ బకాయిలు మరియు ఏజిఆర్ బకాయిలు చెల్లింపును నాలుగు సంవత్సరాల పాటు వాయిదా వేసింది. వాయిదా వేసిన స్పెక్ట్రమ్ మరియు ఎజిఆర్ బకాయిలపై చెల్లించాల్సిన వడ్డీని ప్రభుత్వ ఈక్విటీగా మార్చడానికి మోడీ ప్రభుత్వం వోడాఫోన్ ఐడియాస్‌కి ఒక ఆప్షన్ ఇచ్చింది. వోడాఫోన్ ఐడియా ఇందుకు అంగీకరించింది. దీనివలన వోడాఫోన్ ఐడియా చేలించాల్సిన రూ. 16,000 కోట్ల వడ్డీకి బదులు వోడాఫోన్ ఐడియాలో 35.8 శాతం ఈక్విటీని ప్రభుత్వానికి ఇవ్వటం జరిగింది. ఇప్పుడు వోడాఫోన్ ఇండియాలో భారత ప్రభుత్వము అతిపెద్ద వాటాదారుగా మారింది. టెలికాం పరిశ్రమలో ప్రైవేట్ కార్పొరేట్లను రక్షించేందుకు ప్రభుత్వం ఏ మేరకు ముందుకు వెళ్తుందో నిరూపించడానికి ఇది ఒక ఉదాహరణ. ఒక వంక మోడీ ప్రభుత్వం బిజినెస్ చేయటం ప్రభుత్వ బిజినెస్ కాదని వాదిస్తున్నది. ప్రభుత్వరంగ సంస్థ ఎయిర్ ఇండియాను దాదాపు ఉచితంగా టాటాలకు అప్పగించినందుకు గర్విస్తున్నది. మరోవైపు, నష్టపోతున్న ప్రైవేట్ కంపెనీలో వాటాలను పొందడం ద్వారా ఆ కంపెనీలో అతిపెద్ద వాటాదారుగా మారుతుంది!.

తను బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గారు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో 5 సేవలు ప్రారంభం కానున్నాయని అంటూనే అదే ఊపుతో 5జి సేవలను ప్రైవేట్ కంపెనీలు మాత్రమే అందిస్తాయని ఆమె పార్లమెంట్‌కు చెప్పారు. ప్రైవేట్ టెలికాం కంపెనీలు భారీ లాభాలు పొందటానికి వీలుగా ప్రభుత్వరంగ సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్‌పై ఈ విధంగా కఠోరమైన వివక్షతను మోడీ ప్రభుత్వము పాటిస్తున్నది. ఇప్పుడు బిఎస్ఎన్ఎల్‌ను అంతమొందించేందుకు మోడీ ప్రభుత్వం చేస్తున్న తాజా ప్రయత్నం "నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ (జాతీయ ద్రవ్యీకరణ పైప్‌లైన్) విధానం). దీనిని 2021-22 బడ్జెట్లోనే ప్రభుత్వం ప్రతిపాదించింది. బిఎస్ఎన్ఎల్ మొబైల్ టవర్లు మరియు ఆప్టిక్ ఫైబర్ కేబుల్ ద్రవీకరణ ద్వారా రూ.40,000 కోట్లు సేకరిస్తామన్నారు. ప్రస్తుతం మొదటి అడుగుగా బిఎస్ఎన్ఎల్ మరియు ఎంటిఎస్ఎల్ మొబైల్ టవర్స్ లో 1 టవర్స్ ద్రవీకరణ పేరుతో ప్రైవేట్ టెలికాం కంపెనీలకు అప్పగించాలని నిర్ణయించింది. ఇది మొదటి రౌండ్ మాత్రమే. తదుపరి రౌండ్స్‌లో మరిన్ని మొబైల్ టవర్లు, ఆప్టిక్ ఫైబర్ కేబుళ్ళను అప్పగించాలని ప్రభుత్వంలో నిర్ణయించింది. ఇది జరిగిన తరువాత నిన్న మొన్నటి వరకు తనవిగా వున్న టవర్స్ మరియు ఆప్టిక్ ఫైబర్ వినియోగం కోసం ప్రైవేట్ కంపెనీలకు చెల్లించాలిన దుస్థితిని బిఎస్ఎన్ఎల్ ఎదుర్కోవాల్సి వస్తుంది. దీని వలన ఖర్చులు పెరిగి బిఎస్ఎన్ఎల్ తానందించే సర్వీసులు రేట్లు పెంచాల్సి వస్తుంది. కానీ ప్రజల సొమ్ముతో నిర్మించిన ఈ టవర్లను ఉపయోగించి ప్రైవేట్ కంపెనీలు లాభాలు పొందుతాయి.

2021లో మోడీ ప్రభుత్వం టెలికాం రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఎంత శాతం ఉండాలి అనే సీలింగ్‌ను పూర్తిగా రద్దు చేసి, 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని (ఆ కంపెనీలో భారతదేశపు భాగస్వామి ఎవరూ లేనప్పటికీ, అందరూ విదేశీ భాగస్వాములైనప్పటికి) ఆటోమేటిక్ రూట్‌లో ప్రభుత్వ అనుమతి అవసరం లేకుండానే రావచ్చునని నిర్ణయించింది. ఇది మన జాతీయ ప్రయోజనాలకు విరుద్ధం.

బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు ప్రైవేటీకరణకు వ్యతిరేకము గాను మరియు బిఎస్ఎన్ఎల్‌ను బలహీనపరచే చర్యలకు వ్యతిరేకము గాను పోరాడుతూ వస్తున్నారు. ఈ పోరాటాల వలన ఇప్పటివరకు బిఎస్ఎన్ఎల్‌ను 100 శాతం ప్రభుత్వరంగ సంస్థగా కాపాడగలిగారు.

కానీ బిఎస్ఎన్ఎల్‌ను మరియు ప్రభుత్వరంగాన్ని కాపాడటం అనే బాధ్యత ఒక్క బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు లేదా ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులది మాత్రమే కాదు. మొబైల్ ఇంటర్నెట్, తదితర టెలికాం సేవలను వినియోగించేవారే గాక దేశ భక్తులుగా వున్న సామాన్య ప్రజలందరూ ప్రభుత్వరంగ సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్‌ను కాపాడేందుకు బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు చేసే పోరాటంలో చేరాల్సిన అవసరం వున్నది..

2022 మార్చి 28,29 తేదీలలో "ప్రజలను కాపాడాలి, దేశాన్ని కాపాలి" అనే నినాదంతో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరగబోతున్నది. ఈ సార్వత్రిక సమ్మె ఉద్దేశం బిఎస్ఎన్ఎల్‌ను, ప్రభుత్వరంగాన్ని సామాన్య ప్రజల ప్రయోజనాలను మరియు మొత్తంగా భారతదేశ ప్రయోజనాలను కాపాడటం.

మనం ఐక్యమవుదాం, పోరాడుదాం!

మార్చి 28, 29 తేదీల్లో జరిగే సార్వత్రిక సమ్మెలో సామూహికంగా పాల్గొని, ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఇకపై సహించబోమని స్పష్టమైన సందేశాన్ని పంపండి!!